# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 144 | పేజీలు : 08 | సోమవారం | 01-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# నేడు కుమరంభీం జిల్లాకు సీఎం

**కొత్తగూడలో 25 ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం.. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లూ మంజూరు**

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జిల్లాలో సుమారు రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. కెరిమరి మండలం కొఠారి పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నారు. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. అదే వేదిక నుంచి రాష్ట్రంలో రెండో విడత కింద 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు. చింతలమానేపల్లి మండలంలోని కౌటాలలో రూ.56.55 కోట్లతో ఏర్పాటు చేయనున్న 132/33 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, గుడ్లబోరి, కాపువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించే 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పనులకూ సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. వీటితో పాటు రెబ్బెన మండలం నాంబాల్‌లో రూ.6 కోట్లతో ఏర్పాటు చేయబోయే సౌర విద్యుత్తు ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది అభివృద్ధి పనులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో రూ.18.70 కోట్లతో



చేపట్టనున్న 8 అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేయనున్నారు. సభ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి చేరుకొని, అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరతారు. సభకు లక్ష మందిని తరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఖర్గేను కలిసిన సీఎం, డిప్యూటీ సీఎం

కర్ణాటకలోని గుల్బర్గాకు వెళుతూ మధ్యలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని నోవాటెల్ హోటల్‌లో బస చేసిన ఏఐసీసీ

## చంచల్‌గూడ జైలుకు బాల్క సుమన్



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సింగరేణి కార్యాలయాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి చంచల్‌గూడ జైలుకు తరలించారు. తెలంగాణ భవన్ వద్ద సుమన్‌ను నాంపల్లి పోలీసులు అరెస్టు చేసిన

## యాదగిరి క్షేత్రంలో భక్తుల రద్దీ

**దర్శించుకున్న లక్షమందికిపైగా భక్తులు**

**నిత్యాదాయం రూ.81.77లక్షలు**




హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి, వారాంతపు సెలవు దినం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. 1,01,000మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనానికి గంట, ధర్మదర్శనానికి 2గంటల సమయం పట్టింది. ప్రధానాలయం, శివాలయం మెట్ల దారి, ప్రసాద విక్రయశాల, ఆలయ పశ్చిమ, ఉత్తర తిరువీధులు భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.81,77,104 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో జే.భవానీశంకర్ తెలిపారు.

## నా పుట్టుక.. ప్రయాణం బీఆర్ఎస్‌తోనే..

**రేవంత్ లెక్క పూటకోపార్టీ మారిన చరిత్ర కాదు నాది**

**'రైతు డిస్కమ్'తో తెలంగాణ వ్యవసాయానికి ఉరితాడు: హరీశ్**



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తాను బీఆర్ఎస్‌లోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని, ఇకపై తన ప్రయాణమంతా కేసీఆర్‌తోనే కొనసాగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయం వందసార్లు చెప్పానని, ఇంకా ఎన్నిసార్లయినా ఇదే మాట చెబుతానని అన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని అన్నారు. పూటకో పార్టీ మారినట్లు నాలుగు పార్టీలు తిరిగిన చరిత్ర

## ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు...

**అధికారికంగా ప్రకటించాలి: కవిత డిమాండ్**

- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలన్న కవిత
- రైతు డిస్కం పేరుతో మిగతా డిస్కంలను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ఈ ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరిక



# ఎండలున్నాయ్ జాగ్రత్త

**ఎక్కడికెళ్లినా నీళ్లు వెంట తీసుకెళ్లండి'**

**ప్రజలకు మోదీ మరోసారి సూచనలు**

ప్రధాని మోదీ 'మనసులో మాట' 134వ ఎపిసోడ్

ఇటీవల ఝార్ఖండ్‌లో అథ్లెటిక్స్ గురించి ప్రస్తావించిన మోదీ

మన్‌కీ బాత్‌లో గుర్విందర్, అనిమేష్‌తో మాట్లాడిన ప్రధాని

హైదరాబాద్ పల్స్,డెస్క్

మన్‌కీ బాత్ 134వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఎండల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలని మరోసారి సూచించారు. వివిధ రాష్ట్రాల్లో ఎండల నుంచి ఉపశమనం కోసం తాగే పానీయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. మజ్జిగ, షర్బత్, తదితర పానీయాలను తాగాలని ప్రజలకు సూచించారు. ఆ తర్వాత కేరళ ఆలువా



# నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం..

**ఆమరణ దీక్ష చేస్తానంటూ ప్రభుత్వానికి షర్మిల హెచ్చరిక**

- నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసంపై షర్మిల ఆగ్రహం
- ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపేనని ఆరోపణ
- పోలీసులు చూస్తూ ఉన్నా దాడిని ఆపలేదని విమర్శ
- విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్ష చేస్తానని హెచ్చరిక
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



హైదరాబాద్ పల్స్,డెస్క్

నంద్యాల జిల్లాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతానని కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి

# ఇరాన్‌తో డీల్‌పై ట్రంప్ వెనకడుగు..

**చర్చలంటూనే దాడి హెచ్చరికలు**

- ఇరాన్‌తో ఒప్పందంపై ట్రంప్ అధ్యక్షతన భేటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసిన సమావేశం
- అణ్వాయుధాన్ని వదులుకోవాలి, హర్మూజ్ జలసంధిని తెరవాలని యూఎస్ షరతులు
- ఒప్పందం విఫలమైతే దాడులకు సిద్ధమని ప్రకటించిన అమెరికా రక్షణ మంత్రి
- చర్చలపై నమ్మకం లేదని, క్షిపణులే తమ బలమని ఇరాన్ స్పష్టీకరణ



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఇరాన్‌తో అణు ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీ నుంచి ట్రంప్ ఏ నిర్ణయం ప్రకటించకుండానే వెళ్ళిపోయారని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) పేర్కొంది. దీంతో ఇరు దేశాల మధ్య కుదిరిందని భావించిన తాత్కాలిక ఒప్పందం భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ సమావేశానికి ముందు ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, ఇరాన్‌తో ఒప్పందం జరగాలంటే కొన్ని కఠిన షరతులు విధించారు. సంఘర్షణల కారణంగా మూతపడిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు

# హెల్మెట్ పెట్టుకోకపోయి ఉంటే అభిషేక్ చనిపోయేవాడు

**మేనల్లుడిపై జరిగిన దాడిపై మమత ఫైర్**

హైదరాబాద్ పల్స్,డెస్క్

తన మేనల్లుడు, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిపై బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోనార్‌పుర్‌లో అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తర్వాత ఆయన ఛాతీలో రక్తపు గడ్డలు ఏర్పడ్డాయని తెలిపారు. ఎవరో అభిషేక్‌కు హెల్మెట్ పెట్టకపోయి ఉంటే ఆయన చనిపోయి ఉండేవాడని ఆరోపించారు. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల తన మేనల్లుడి ఛాతీ, పక్కటెముకల ప్రాంతంలో గాయాలయ్యాయని పేర్కొన్నారు. అభిషేక్‌కు సరైన చికిత్స అందించకుండా ఉండేందుకు ఆస్పత్రులపై పైనుంచి ఒత్తిడి ఉందని విమర్శించారు.



## ఆ విషయం చిట్‌చాట్‌లో
# చెప్పడం కాదు...

మొదటి పేజీ రువాయి

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి మీటర్లు బిగించేది లేదని కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతున్నాయని ఆమె మండిపడ్డారు.రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. ఈ పేరుతో మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రను అడ్డుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు. అదేవిధంగా, కేంద్రం తీసుకొచ్చిన కొత్త సోలార్ జీవో కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుందని ఆమె విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును దసరా నాటికి ప్రతిపాదించకపోతే, తాను పాదయాత్ర చేపడతానని కవిత హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దారుణమని, దీనికి ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులే బాధ్యత వహించాలన్నారు. ఆ చిన్నారి పేరిట ప్రభుత్వం రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నంద్యాలలో వైఎస్ఆర్
# విగ్రహం ధ్వంసం..

మొదటి పేజీ రువాయి

చంద్రబాబును ఆమె హెచ్చరించారు. ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహంపై ఓ వ్యక్తి దాడి చేసి ధ్వంసం చేశాడని షర్మిల తెలిపారు. పట్టపగలు ఈ ఘటన జరుగుతుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకపోవడం హేయమైన చర్య అని ఆమె విమర్శించారు. దాడి చేసిన వ్యక్తికి మానసిక స్థితి బాగోలేదని చెప్పి పోలీసులు చేతులు దులుపుకోవడం సరికాదని అన్నారు.ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపు ఉందని షర్మిల ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ఘటనలను చూస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు, అతని వెనుక ఉన్న శక్తులెవరో తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పాత విగ్రహం స్థానంలో వెంటనే కొత్తది ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో నంద్యాలలో అదే సెంటర్‌లో తాను ఆమరణ దీక్షకు దిగుతానని ముఖ్యమంత్రిని హెచ్చరించారు

# చంచల్‌గూడ జైలుకు బాల్క సుమన్

మొదటి పేజీ రువాయి

విషయం తెలిసిందే. పోలీసుల విచారణ అనంతరం హిమాయత్‌నగర్‌లోని నాంపల్లి కోర్టు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో బాల్క సుమన్‌ను భారీ బందోబస్తు మధ్య జైలుకు తరలించారు.

లంచం కేసులో ఇన్‌స్పెక్టర్ మహేందర్ రిమాండ్

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బత్తుల మహేందర్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సైబర్ మోసం కేసులో బాధిత కుటుంబ సభ్యుల నుంచి రూ.4 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బత్తుల మహేందర్‌ను శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న విషయం విదితమే.

# నా పుట్టుక.. ప్రయాణం బీఆర్ఎస్‌తోనే..

మొదటి పేజీ రువాయి

ఆయనకే ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలు అయినట్లుగానే, తన గురించి మాట్లాడిన ప్రతీ మాట కూడా పచ్చి అబద్ధమని అన్నారు. రేవంత్ తన ఇంటిపేరును ఎనుములకు బదులుగా అబద్ధాల రేవంత్‌గా మార్చుకోవాలని సూచించారు. రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, ఆర్పీడీసీఎల్ డిస్కంను ఏర్పాటు చేయడం సీఎం రేవంత్ తీసుకున్న తుగ్లక్ నిర్ణయమని విమర్శించారు. రైతు డిస్కం పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులను తేవడం రాష్ట్ర వ్యవసాయానికి పెద్ద శాపమని అన్నారు. తెలంగాణ వ్యవసాయానికి రేవంత్‌రెడ్డి రైతు డిస్కం ద్వారా ఉరితాడు బిగించడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. రెండున్నరేళ్లలోనే డిస్కంలకు రూ.25,284 కోట్ల బకాయి పడ్డారని తెలిపారు. సూర్యుడు ఉన్నప్పుడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగతా సమయంలో వ్యవసాయాన్ని, సాగునీటి ప్రాజెక్టులను, మిషన్ భగీరథను చీకట్లో ముంచుతారా? అని ప్రశ్నించారు. ఆర్పీడీసీఎల్ ఏర్పాటును విరమించుకోకుంటే రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## ఇరాన్‌తో డీల్‌పై
# ట్రంప్ వెనకడుగు..

మొదటి పేజీ రువాయి

చేయబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలన్నది కూడా తమ ప్రధాన షరతుల్లో ఒకటని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, అమెరికా పెడుతున్న ఈ షరతులను ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది.ఒకవైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగానే, అమెరికా తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ హెచ్చరించారు. సింగపూర్‌లో జరిగిన షాంగ్రీ–లా డైలాగ్‌లో ఆయన మాట్లాడుతూ.. "అవసరమైతే దాడులను పునఃప్రారంభించే సామర్థ్యం మాకుంది. మా ఆయుధ నిల్వలు అందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడు ట్రంప్ ఒక మంచి ఒప్పందం కోరుకుంటున్నారని, కానీ ఇరాన్ అణు ఆశయాలను అరికట్టేలా అది ఉండాలని స్పష్టం చేశారు.మరోవైపు అమెరికా దౌత్యపరమైన హామీలపై తమకు నమ్మకం లేదని ఇరాన్ తెలిపింది. గతంలో చర్చలు జరుగుతున్నప్పుడే తమపై రెండుసార్లు దాడులు జరిగాయని గుర్తుచేసింది. ఇరాన్ రాయభారి మహమ్మద్ బఘేర్ ఖలీబాఫ్ మాట్లాడుతూ.. "మాకు హామీలు లేదా మాటలపై నమ్మకం లేదు, కేవలం చర్యలనే విశ్వసిస్తాం. చర్చల ద్వారా కాదు, క్షిపణుల ద్వారానే మాకు రాయితీలు లభిస్తాయి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ మాజీ కమాండర్ మోహసెన్ రెజాయీ కూడా ట్రంప్ ఉద్దేశాలను అనుమానించారు. దౌత్యానికి ట్రంప్ మూడోసారి ద్రోహం చేస్తున్నారని, చర్చల పేరుతో ఇతర లక్ష్యాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి.

## హెల్మెట్ పెట్టుకోకపోయి ఉంటే
# అభిషేక్ చనిపోయేవాడు

మొదటి పేజీ రువాయి

పోలీసులు భద్రత కల్పించలేకపోయారు : మమత

అభిషేక్‌కు చికిత్సను విశ్వసనీయ వైద్యులు తమ కుటుంబ వైద్యుల పర్యవేక్షణలోనే కొనసాగించాలని మమతా బెనర్జీ కోరారు. అభిషేక్ సోనార్‌పుర్ పర్యటన గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, వారు ఎందుకు తగిన భద్రత ఏర్పాట్లు కల్పించలేకపోయారని ప్రశ్నించారు. హింసను సృష్టించేందుకే బీజేపీ బయటి వ్యక్తులను రప్పించిందని ఆరోపించారు. బీజేపీ చట్ట ప్రకారం పనిచేయాలని కోరారు. కాషాయం పార్టీ కనీసం ఎవరినీ చికిత్స పొందనీయడం లేదని ఆరోపించారు. ఆస్పత్రికి వచ్చినవారిలో ఎవరికి చికిత్స చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే దానికి బీజేపీ నుంచి అనుమతి కావాలని మండిపడ్డారు. అంత అమానవీయంగా బీజేపీ తయారయ్యిందని ఫైర్ అయ్యారు.

నాపై దాడికి బీజేపీయే కారణం : అభిషేక్

తనపై దాడికి బంగాల్‌లో ఇటీవలే అధికారంలోకి వచ్చిన బీజేపీయే కారణమని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఇదంతా బీజేపీ ప్రేరేపిత చర్యే అని మండిపడ్డారు. ఇదేనా బీజేపీ ప్రజాస్వామ్య నమూనా? ఎన్నికలు జరిగి కనీసం నెల రోజులు కూడా గడవకముందే ఇలా చేస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ ప్రత్యర్థులను హత్య చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. కాగా, అభిషేక్‌పై దాడి ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

కర్మ రిటర్న్ గిఫ్ట్ : బీజేపీ

మరోవైపు అభిషేక్‌పై దాడిపై తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను బీజేపీ ధీటుగా తిప్పికొట్టింది. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని 'కర్మ రిటర్న్స్'గా బీజేపీ నాయకురాలు కీయా ఘోష్ వ్యాఖ్యానించారు. "గత 15 ఏళ్లుగా తృణమూల్ ప్రభుత్వ హయాంలో బంగాల్ ప్రజలు అనేక అకృత్యాలను చూశారు. ఈ రోజు వారికి (అభిషేక్‌కు) ఆ కర్మ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. కర్మ అంటే ఏమిటో మీకు తెలుసా? మీరు ఏది చేశారో, అదే మీకు తిరిగి లభిస్తుంది" అని ఆమె తెలిపారు.

అసలేం జరిగిందంటే?

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత చెలరేగిన హింసలో బాధితులైన టీఎంసీ కార్యకర్తలను పరామర్శించేందుకు శనివారం దక్షిణ 24 పరగణాల జిల్లాలోని సోనార్‌పుర్‌కు వెళ్లారు అభిషేక్ బెనర్జీ. ఆ సమయంలో అక్కడ ఉన్న కొందరు ఆయనపై రాళ్లు, చెప్పులు, గుడ్లతో దాడి చేశారు. ఆ తర్వాత హెల్మెట్ ధరించిన అభిషేక్‌ను అతి కష్టం మీద సురక్షిత ప్రాంతానికి పోలీసులు తరలించారు.



# ఎండలున్నాయ్ జాగ్రత్త

మొదటి పేజీ రువాయి

ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోదీ ప్రశంసించారు. 15 వేల మంది ఔత్సాహికులకు క్లబ్ నిర్వాహకులు ఉచితంగా ఈత నేర్పించారని తెలిపారు. ఇటీవల ఝార్ఖండ్‌లో అథ్లెటిక్స్ గురించి ప్రస్తావించిన మోదీ నాలుగు విభాగాల్లో క్రీడాకారులు రికార్డులు సృష్టించారని అన్నారు. వంద మీటర్ల పరుగులో గుర్విందర్, అనిమేష్ రికార్డులు సృష్టించారని వెల్లడించారు. ఈ సందర్భంగా గుర్విందర్, అనిమేష్ పరుగు పందెంలో తమ అనుభవాలను ప్రధాని మోదీతో పంచుకున్నారు. అలాగే, పురాణ కాలం నాటి అపూర్వ సంపద గురించి మోదీ ప్రస్తావించారు. ఈ సందర్భంగా చోళుల కాలం నాటి తామర పత్రాల విశిష్టత, ఛత్తీస్‌గఢ్‌లో లభించిన పాండవుల కాలం నాటి తామరపత్రాల గురించి వివరించారు.ఖగోళ శాస్త్రం తరతరాలుగా భారతీయులను ఆకర్షించిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఈ విషయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి బెంగళూరు ఖగోళ సొసైటీ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని మోదీ నొక్కి చెప్పారు. అలాగే, రాత్రిపూట నక్షత్రాలను చూడటం అనేది ఒక అద్భుతమైన అనుభవమని, ఆస్ట్రో కేరళ అనే సంస్థ రాత్రిపూట పరిశీలన శిబిరాలు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. అక్కడి యువత టెలిస్కోపులు తయారు చేయడం, నక్షత్ర పటాలను ఉపయోగించడం నేర్చుకుంటున్నారని అన్నారు. "రాజ్‌కోట్‌లోని బిగ్ బ్యాంగ్ ఆస్ట్రానమీ క్లబ్ గిర్ అడవుల నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు అనేక ఖగోళ శాస్త్ర కార్యక్రమాలను నిర్వహించింది" అని మోదీ అన్నారు.

మన్ కీ బాత్ స్ఫూర్తితో సైనికులకు విరాళం

మరోవైపు, తమిళనాడులోని నాగర్‌కోయిల్‌కు చెందిన విద్యావేత్త గిరిజా అమ్మ గురించి మోదీ మాట్లాడారు. ఆమె చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయంతో సహా 15 పాఠశాలలను నడుపుతున్నారని చెప్పారు. ఆమె దేశభక్తి స్ఫూర్తి ప్రతి భారతీయుడికి ఉత్తేజం ఇస్తుందన్నారు. "మన్ కీ బాత్ స్ఫూర్తితో, ఆమె దేశంలోని అనేక మంది సైనికులకు విరాళం ఇవ్వడానికి ప్రతిజ్ఞ చేశారు. ఇది చేయడానికి, ఆమె తన పాఠశాలలన్నింటిలోని విద్యార్థులను ప్రేరేపించారు. ధైర్యవంతులైన సైనికుల కోసం ప్రతిరోజూ ఒక రూపాయి విరాళంగా ఇవ్వమని ఆమె పిల్లలను కోరారు. అంటే, ప్రతి విద్యార్థి ఒక సంవత్సరంలో 365 రూపాయలు సేకరించారు. ఈ చిన్న విరాళాల ద్వారా సుమారు 40 లక్షల రూపాయలు సేకరించారు" అని మోదీ పేర్కొన్నారు.చెన్నైలోని మొట్టమొదటి హిందూ పాఠశాల గత సంవత్సరం తన 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుందని మోదీ పేర్కొన్నారు. "దేశ విద్య, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించడంలో ఈ పాఠశాలల పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయం. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా మన ధైర్యవంతులైన సైనికులకు విరాళాలు అందించిన విద్యార్థులను ప్రశంసిస్తున్నాను. భారతదేశంలోని ప్రతి గ్రామంలో, నగరంలో మనకు స్ఫూర్తినిచ్చే ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

# నేడు కుమరంభీం జిల్లాకు సీఎం

మొదటి పేజీ రువాయి



అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, సంపత్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ కూడా ఖర్గేను కలిశారు. రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టనున్న నేపథ్యంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై తీసుకున్న నిర్ణయాలను ఖర్గేకు మహేశ్‌గౌడ్ వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని బూత్ స్థాయి ఏజెంట్లకు బుద్ధవనంలో త్వరలో శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరగా ఖర్గే సానుకూలంగా స్పందించారు. ధాన్యం సేకరణలో కేంద్రం సహకరించడం లేదని, దశలవారీగా నిరసన వ్యక్తం చేస్తామని రేవంత్ చెప్పినట్లు తెలిసింది. రేవంత్ సర్కారు పాలనపై ఖర్గే సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించాయి.

ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో దేశంలోనే నంబర్1

రాష్ట్రంలో నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు' భవిష్యత్తులో దేశ విద్యా వ్యవస్థలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెడతాయని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన విద్యా విధ్వంసాన్ని సరిదిద్ది, విద్యా వికాస పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం నడుం బిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. పాఠశాల విద్యలో తెలంగాణ పనితీరు గణనీయంగా మెరుగుపడిందని 'పర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్' (పీజీఐ)లో కేంద్ర విద్యాశాఖ పేర్కొనడంపై రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "అభివృద్ధికి తొలి కొలబద్ద విద్యే. పేదరికాన్ని నిర్మూలించి, సమాజాన్ని జాగృతం చేయగల శక్తి ఒక్క విద్యకే ఉంది. అందుకే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యాశాఖ బాధ్యతలను నేనే స్వయంగా తీసుకున్నా" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో వడదెబ్బతో ఐదుగురి మృతి

రాష్ట్రంలో ఆదివారం వడదెబ్బకు ఐదుగురు, పిడుగుపాటుకు గురై ముగ్గురు చనిపోయారు. పెద్దపల్లి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, కొత్తగూడెం జిల్లాల్లో ఐదుగురు వడదెబ్బ తగిలి మరణించారు. వీరిలో ఒక రైతు, ముగ్గురు కూలీలు ఉన్నారు. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం పిడుగుపాటుకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లావ్యాప్తంగా సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఆ సమయంలో పిడుగులు పడడంతో చేలల్లో ఉన్న ముగ్గురు మృతిచెందారు. తిర్యాని మండలానికి చెందిన టేకం భీము (42), టేకం రాజుబాయి(37) దంపతులు రెబ్బెన మండలం ఖైరిగూడలో వ్యవసాయ పనులకు వెళ్లారు. చేనులో పనిచేస్తుండగా ఒక్కసారిగా ఈదురుగాలులతో వర్షం మొదలైంది. పని ఆపేసి సమీపంలోని చెట్టు కిందకు వెళ్లారు. ఆ చెట్టుపై పిడుగుపడడంతో భీము దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు. ఆసిఫాబాద్ మండలం కౌటగూడ(జి) గ్రామానికి చెందిన పెందూరు లింగు (50) కూడా వర్షం మొదలవ్వడంతో వ్యవసాయ పనులు ఆపివేసి సమీపంలోని చెట్టు కిందకు వెళ్లాడు. ఆ చెట్లుపై పిడుగుపడడంతో అక్కడికక్కడే చనిపోయాడు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోకపోతే
# మరో లగచర్ల ఉద్యమం మొదలైతది

**ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ కొత్తూరు మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, షాద్ నగర్:** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రోజు రోజుకి వేడెక్కుతుంది. మండలంలోని కొడిచెర్ల తండా నుండి డిప్యూటీ సర్పంచ్ స్వప్న రామదాసు నాయక్ ఆధ్వర్యంలో యువకులు మరియు ప్రజలు భారీగా పాల్గొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిచ్చా నాయక్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జవహర్ నగర్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ని సిద్ధాపూర్ గ్రామానికి తరలించడం ఎంతవరకు సమంజసమని మరియు డంపింగ్ యార్డ్ తరలించడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు పచ్చని పంట పొలాలు కాలుష్యాల బారిన పడి నాశనమైతాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పలు రాజకీయ పార్టీలు కమిటీలుగా ఏర్పడి ఏం చేస్తున్నాయని బయటికి వచ్చి ఆందోళనలు చేపట్టి ప్రతిపాదనను వెనక్కి తిప్పికొట్టేలా చేయాలి కానీ ఏసీలు ఫ్యాన్లు పెట్టుకొని నిద్రపోతే యెలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. "డంపింగ్ యార్డ్ హఠావో సిద్ధాపూర్ బచావో" అనే నినాదంతో భారీ స్థాయిలో రేపటి రోజున రెండు వేల మందితో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రతిపాదన వెనక్కి తీసుకోకపోతే మరో లగచర్ల తరహ ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల తండ గ్రామ ప్రజలు మరియు యువకులు వివిధ వార్డు సభ్యులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.


# బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న
# అంతర్జాతీయ టీటీ క్రీడాకారిణి నైనా జైస్వాల్, ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి


**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, నారాయణఖేడ్ :** మానూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ (టీ టీ ) క్రీడాకారిణి నైనా జైస్వాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం నాడు దర్శించుకున్నారు. ముందుగా నైనా జైస్వాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనుపమ దంపతులు మరియు నైనా జైస్వాల్ కలిసి బోరంచ గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో దేశ కీర్తిని చాటిచెప్పిన నైనా జైస్వాల్ మన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రముఖ క్షేత్రమైన బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఆరు-గ్యారంటీల అబద్ధాలపై గుడెం మహిపాల్ రెడ్డి ఫైర్

**కాంగ్రెస్ పాలనను దుయ్యబట్టిన బహిస.**
**బీఆర్ఎస్ సభ్యత్వ ర్యాలీ ప్రారంభం.**
**జిఎంఆర్‌లో నియోజకవర్గ స్థాయి అవగాహన శిబిరం**





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31 :** పటాన్చెరు డివిజన్‌లో బీఆర్ఎస్ పండగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభంజోన్‌లలో డిజిటల్ సభ్యత్వ రచనపై బూత్-లెవల్ కార్యకర్తలకు శిక్షణరాబోయే జిహెచ్ఎంసీ ఎన్నికల్లో 9 డివిజన్లో గులాబీ జెండా ఎగురవేస్తామని సీఎం కేసీఆర్‌కు బహుమతి ఇవ్వనున్నాం: జెఎంఆర్"ఎప్పుడైనా ఎన్నికలు వచ్చినా గులాబీ వెంట" -ఎమ్మెల్యే గుడెం మహిపాల్ రెడ్డిఇండ్ల కూల్చివేతలు, రైతుల బుద్ధి, నిరుద్యోగుల ఆవేదనలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు "ఇండిరమ్మ పాలన ప్రజలను అష్టకష్టాలకు గురి చేస్తుంది" - గుడెం మహిపాల్సీఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి ఆంక్షించకపోతే భారీ ప్రజా ఉద్యమం హెచ్చరింపులు డబుల్ బెడ్‌రూం హౌసింగ్‌లో స్థానికులకు 10% కోటా తప్పనిసరి కావాలని డిమాండ్"పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట" - సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిని చూపిస్తామని ఇంచార్జ్ ఎర్రొళ్ల శ్రీనివాస్ తూర్పు ప్రచారంలో పార్టీ కార్యకర్తలందరూ కుటుంబ సభ్యులుగా చూస్తున్నామని ఎమ్మెల్యే ఘోషఐదు మున్సిపాలిటీలలో క్లీన్ స్వీప్ వైభవంపై ఆధారంగా 9 డివిజన్లలోనూ గెలుపు ఆశాభావం ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం. నాయక త్యాగాలకు గుర్తు పటాన్చెరు: మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీలు రావు కాంటాలు కాక రైతుల గోస...

**వడ్లు మార్కెట్ కు తెచ్చి 45 రోజుల నుండి వడ్లు మార్కెట్ లోనే....**
**తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు 4కిలోలు మిల్లర్ల దోపిడీ....**
**పట్టించు కొని ప్రభుత్వ యంత్రాంగం...**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్**



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ ....గత 45 రోజులుగా వడ్లు తెచ్చి రైతులు మార్కెట్లోనే కాపలాగా ఉంటున్నారని లారీలు రాక, వడ్లు కాంటాలు కాక మార్కెట్లో పడిగాపులు కాస్తు గోస తీస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు సామా సత్తిరెడ్డి , సామ నర్సిరెడ్డి అనే రైతు గత 41 రోజులుగా మార్కెట్ వద్ద తెచ్చి ఇబ్బందులు పడుతున్నరన్నారు కాంటాలు కాక ఉరుములు మెరుపులు వడగళ్ల వానలకు భయాందోళనతో ఉన్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టం చేసిన రైతులపై ప్రభుత్వాలు కనికరం చూపడం లేదని ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం మిల్లర్ల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతున్న ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు వేముల బిక్షం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, సుంకిశాల యాదయ్య, బొడిగ కృష్ణ, పైళ్ల యాదయ్య, కోరే చంద్రయ్య, సామా సత్తిరెడ్డి, సామ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అలనాటి జ్ఞాపకాలు ఎన్నో...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం నమిల ఉన్నత పాఠశాల 2005 - 06 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న పూర్వ విద్యార్థులు ఉదయం 10 గంటలకు సమావేశమై గురువులను ఆహ్వానించి వారిని ప్రత్యేక శాలువా జ్ఞాపకతో సత్కారం చేశారు. విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత జీవన విధానాలను తెలిపారు. నమిల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించడం అదృష్టం అని విద్య నేర్పిన గురువులు ఎంతో గొప్పవారు అని కొనియాడారు. సామూహికంగా భోజనాలు చేసిన అనంతరం పాల్గొన్న విద్యార్థులకు షీల్డ్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

# మృతుని కుటుంబానికి సర్పంచ్ బొడ్డు భాస్కర్ ఆర్థిక సాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన చిట్యాల బాల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం రోజు కుటుంబానికి కుర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జన్నే బాలరాజు, పాండవుల లింగయ్య, చిట్యాల బిక్షపతి, పెంటపర్తి రవీందర్ రెడ్డి, ఎర్రగుంట కిషన్, చిట్యాల రామయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో నేడు 'సమాచార హక్కు చట్టంపై' అవగాహన సదస్సు



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సమాచార హక్కు చట్టం-2005 ను మరింత బలోపేతం చేయడానికి, ప్రజల్లో ఈ చట్టం యొక్క గొప్పతనాన్ని, ప్రాధాన్యతను చాటిచెప్పడానికి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. అనుక్షణం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై కనీస అవగాహన కలిగి ఉన్నప్పుడే అవినీతి రహిత సమాజాన్ని నిర్మించగలమని, అందుకోసమే ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్వతంత్ర సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజా గౌడ్, ఉపాధ్యక్షులు గంగారాం తెలిపారు. ఈ సదస్సు వేదికగా సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. సంగారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షుడిగా రాపాక విజయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. విజయరాజు నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా చట్టం మరింత బలోపేతం అవుతుందని, సామాన్య ప్రజలకు చట్టం పట్ల నమ్మకం, ధీమా పెరుగుతాయని సాటి సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ విద్యాధరీ సన్నిధిలో... జిల్లా కలెక్టర్ హైమావతి



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సిద్దిపేట జిల్లా: ఆదివారం నాడు ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో జిల్లా కలెక్టర్ హైమావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆమెను స్వాగతం పలకగా, అనంతరం వేద పండితులు కలెక్టర్ హైమావతిని అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఆదివాసి జిల్లాకు నేడు

# సీఎం రేవంత్ రెడ్డి రాక

**జన జాతర సభకు ఏర్పాట్లు పరిశీలన**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్‌లో నేడు జరగనున్న జన జాతర బహిరంగ సభ ఏర్పాట్లను మంచిర్యాల ఎమ్మెల్యే కె ప్రేమ్ సాగర్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షులు ఆత్రం సుగుణలు ఆదివారం పరిశీలించారు. ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసి జిల్లాను సందర్శించడం ఇదే తొలిసారి కావడంతో సభకు భారీ స్థాయిలో ప్రజలు తరలివస్తారని నాయకులు తెలిపారు.


# అగ్నివిర్ ఫలితాల్లో సత్తా చాటిన భవిష్య భారత్ సంస్థ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, నారాయణ ఖేడ్ :**
నిన్న విడుదలైన 2025 అగ్నివీర్ ఫలితాలలో సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని రాయిపల్లి గ్రామంలో గల భవిష్య భారత్ సంస్థ వారి యువ శిక్షణ కేంద్రం ( వైటీసీ ) లో శిక్షణ పొందిన 22 మంది అభ్యర్థులు ఆర్మీ సైనికులుగా ఎంపికయ్యారు అని భవిష్య భారత్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జహంగీర్, ట్రైనర్ అసద్ తెలిపారు. వైటీసీ కేంద్రంలో 2 నెలలపాటు తరగతులు మరియు వ్యాయామం చేయిస్తూ వారిని సెలెక్షన్ ర్యాలీలో ఎంపిక అయ్యేవిధంగా ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి ఉచిత శిక్షణ రాయిపల్లి లో ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.

# ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి.!

**శేష జీవితం సుఖంగా సాగాలి.**
**నైతం అతేక్ రావ్ పదవీ విరమణ సన్మానం.**
**ఎసిఎంఓ పూర్కా ఉద్దవ్.**



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల, యపాల్‌పట్టి, ఆసిఫాబాద్ మండలంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు నైతం అతేక్ రావ్ ఇటీవల పదవీ విరమణ పొందారు. ఆదివారం స్వగృహంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అదనపు కమిషనర్ పూర్కా ఉద్దవ్ పాల్గొని శాలువాతో సత్కరించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నిస్వార్థంగా సేవలందించిన అతేక్ రావ్ పట్ల శాఖ ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటుందని పూర్కా ఉద్దవ్ తెలిపారు. విరమణ తర్వాత ఆరోగ్యంగా, కుటుంబంతో సుఖంగా జీవించాలని, సామాజిక బాధ్యతను కొనసాగించాలని ఆకాంక్షించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం (టి ఎస్ టి డబ్ల్యు టి యు) జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ... అతేక్ రావ్ సౌమ్య స్వభావంతో అందరి మన్ననలు పొందారని, ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతంలో సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టి ఎస్ టి డబ్ల్యు టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు కూడ్మేత ఆనంత్, కోర్వేత మనోహర్, కొమురం మాధవ్ రావ్, పెందూర్ భీంరావ్, మడావి భీంరావ్, నవనందుల దామోదర్, కూడ్మేత జంగు, రాష్ట్ర నాయకులు కొట్నాక్ యాదవురావ్, కుర్సెంగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# టీఎంసీ నేతలపై వరుస దాడులతో పగ తీర్చుకుంటున్న పశ్చిమబెంగాల్ ప్రజలు.!



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ బ్యూరో: పశ్చిమబెంగాల్?లో ప్రతిపక్ష టీఎంసీ ఎంపీలపై వరుస దాడులు కలకలం రేపుతున్నాయి. దక్షిణ 24 పరగణాల జిల్లా సోనాపూర్ లో శనివారం నాడు మమతాబెనర్జీ మేనల్లుడు, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై రాళ్లు, కోడిగుడ్ల దాడి ఘటన మరువక ముందే తాజాగా ఆ పార్టీకి చెందిన మరో ఎంపీపై దాడి జరిగింది. ఆదివారం ఉదయం హుగ్లీ జిల్లా చెండితాల పోలీస్ స్టేషన్ బయట టీఎంసీ–బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సమంయలో ఎంపీ కల్యాణ్ బెనర్జీపై దాడి చేశారు.

**ఒక్కసారిగా ఎటాక్:**
ఇటీవల అరెస్టైన తమ పార్టీ నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం ఇచ్చేందుకు ఎంపీ కల్యాణ్ బెనర్జీ తన కార్యకర్తలతో పాటు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీస్ స్టేషన్ కు నడుచుకూంటూ వెళ్తున్న క్రమంలో కేంద్ర బలగాలు ఎంపీని ఆపి ప్రశ్నిస్తుండగా వెనక నుంచి వచ్చిన రాయి బెనర్జీ తలకు తగిలింది. దీంతో ఆయన హఠాత్తుగా నేలపై పడిపోయారు. నిన్న అభిషేక్ బెనర్జీపై దాడి జరిగి 24 గంటలు గడవక ముందే మరో ఎంపీపై ఎటాక్ జరగడంతో బెంగాల్ రాజకీయం అట్టుడుకుతోంది.

# సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొఠారి, కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్ సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. సీఎం సభ ముగిసే వరకు భారీ వాహనాలకు పలు మార్గాల్లో అనుమతి ఉండదని స్పష్టం చేశారు. రోడ్లపై వాహనాలు నిలపకుండా, పశువులను సంచరించనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి ట్రాఫిక్ ఆంక్షలు, భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు.

# కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పిడుగుపాటుతో ముగ్గురు మృతి



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే రోజు రెండు చోట్ల పిడుగుపాటు సంఘటనలు చోటుచేసుకున్నాయి. మొత్తం ముగ్గురు మృతి చెందారు.రెబ్బెన మండలంలోని ఖైరీగూడ గ్రామ పరిధిలో చేనులో పని చేస్తున్న భార్యాభర్తలిద్దరూ పిడుగుపాటుకు బలయ్యారు. మృతులు తిర్యాణి మండలానికి చెందినవారని గుర్తించారు. వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.అదే సమయంలో ఆసిఫాబాద్ మండలం కౌటాగూడ గ్రామ పంచాయతీ పరిధిలో పిడుగుపాటుకు గ్రామ పటేల్ పెందుర్ లింగు మృతి చెందారు.వర్షాకాలం ప్రారంభంతో జిల్లాలో పిడుగుపాటు ముప్పు పెరుగుతోంది. పొలాల్లో పని చేసేటప్పుడు ఉరుములు వినిపిస్తే వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలిపోవాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం రోజు జరిగిన దుర్గామాత ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. దుర్గామాత అమ్మవారితో పాటు గ్రామ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ భీమగాని రూప బాలనరసయ్య దంపతులు, ఉపసర్పంచ్ బొంత సుధాకర్ జాతర నిర్వాహకులు గ్రామ పెద్దలు బీర్ల ఐలయ్యను శాలువాతో సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్ ఇంజ నరేష్, బుడిగే పెంటయ్య గౌడ్, దిడిగ రమేష్, చల్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో విష్ణు లలిత సహస్ర పారాయణం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం శనివారం రాత్రి సామూహిక సహస్ర పారాయణం చేశారు. శ్రీ విష్ణు లలిత సహస్ర పారాయణంతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసి భక్త బృందానికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిర్రు లక్ష్మి, బోగ లత, రేపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత, నాళ్ల పద్మ, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ డిమాండ్లు



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) జిల్లా అధ్యక్షుడు గెడం టికనంద్, కార్యదర్శి గొడిసెల కార్తీక్ పలు డిమాండ్లు ముందుకు తెచ్చారు.నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేయాలని, నిరుద్యోగ భృతి అందించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. జిల్లాలో కోచింగ్ సెంటర్లు, గ్రంథాలయాల్లో కొత్త పుస్తకాలు అందించాలని, తెలుగు అకాడమీ సహకారం తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్రీడా మైదానం పోలీసు పరేడ్ గ్రౌండ్‌గా మార్చడంతో జిల్లా క్రీడాకారులు తమ నైపుణ్యాలు వెలికి తీయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మైదానాన్ని తిరిగి యువతకు అప్పగించాలని, జిల్లా క్రీడా అధికారి (డి వై ఎస్ ఓ) నియమించాలని కోరారు. కాగజ్‌నగర్ ఎస్ పి ఎం ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, జిల్లాలో కొత్త పరిశ్రమలు స్థాపించాలని డిమాండ్ చేశారు. తిర్యణి, కెరమెరి, వాంకిడి, సిర్పూర్, జైనూర్ మండలాలకు జిల్లా కేంద్రానికి అనుసంధానించే రోడ్లు, వంతెనలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# 15 లక్షల విలువ గల 30 కిలోల ఎండు గంజాయి పట్టివేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, నారాయణ ఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సంగారెడ్డి ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీమ్ కు ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు నారాయణఖేడ్ నుండి వాసర్, వెళ్లే దారిలో వాహనాలు తనిఖీలు చేయాగా షేరీ తాండకు చెందిన చావాన్ ప్రభు, మున్యా నాయక్ తండాకు చెందిన రాథోడ్ పర్లాల్ అనే ఇద్దరు అక్రమంగా దొంగ చాటున పోలీసుల కళ్ళుగప్పి ఎండు గంజాయిని బీదర్ నుండి నారాయణఖేడ్ వైపు తరలిస్తుండగా పట్టుబడారు. వారి వద్ద నుండి 30 కిలోల ఎండు గంజాయిని ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకుని తదుపరి చర్యల నిమిత్తం నిందితులని నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు. ఈ గంజాయి అంతర్జాతీయ మార్కెట్ విలువ ప్రకారం 15 లక్షలు గా ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ శంకర్, ఎస్సై లు అనుదీప్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# పద్మబ్రహ్మనుల ఆధ్వర్యంలో ప్రతి మాస పౌర్ణమి హోమం.....

**శ్రీ మహాగణపతి గాయత్రి మార్కండేయ, శ్రీ ఆంజనేయ గాయత్రి హోమం...**



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : అధిక జేష్ట మాస పౌర్ణమి పురస్కరించుకొని పద్మబ్రహ్మనులు చెడిదీపు కృష్ణ, పెంట సత్యనారాయణ, రేణికుంట శ్రీ భవాని శంకర శివాలయం అర్చకులు రేగొండ పాండురంగం, సాంబారపు కృష్ణ ల ఆధ్వర్యంలో ఆదివారం రోజు హోమం కార్యక్రమాన్ని రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు పెంట సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ మహాగణపతి సహిత గాయత్రి మార్కండేయ హవన, ముందుగా కలశ ఆరాధన శ్రీ మహాగణపతి పూజ, శ్రీ ఆంజనేయ స్వామి వారికి షోడశ ఉపచార అష్టోత్తర శత నామాలతో పూజ జరిగింది. శ్రీ మహాగణపతి గాయత్రి మార్కండేయ, శ్రీ ఆంజనేయ గాయత్రి హోమం నిర్వహించారు. అందులో బాగంగా మృత్యుంజయ, లక్ష్మి నృసింహ, రుద్ర, గాయత్రి మంత్రములతో హోమశీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు జన్నెపల్లి సబితమ్మ, బల్ల బాలయ్య, మజ్జిగ బాలయ్య, గ్రామస్తులున్నారు

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు కుటుంబాలకు బియ్యం పంపిణీ

**ఒక్కొక్కరికి 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీ**




హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం నమిల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఆదివారం రోజు బియ్యం పంపిణీ చేశారు. ఉట్కూరి మహేష్, పండుగ అండమ్మ, జెట్ట మల్లమ్మ మూడు కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. సర్పంచ్ పులి రాజు, ఉట్కూరి మహేష్ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి రాజు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు, కొలిపాక మల్లేష్, జెట్ట సిద్దులు,బత్తిని సుధాకర్, పోచంగల్ల సుధాకర్, పోచంగల్ల చంద్రయ్య,వేముల జమాల్, సీర బాలమల్లయ్య, గవ్వల నరసింహులు, నీల కనకయ్య, పిడిశెట్టి మహేందర్, డొంకన లోకేష్, కొలిపాక యాదగిరి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బక్రీద్ రోజు హిందూ యువకుడిని దారుణంగా హత్య చేసిన... ప్రధాన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేసిన యూపీ పోలీస్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, ఉత్తరప్రదేశ్:** యూపీలో సంచలనం సృష్టించిన 17 ఏళ్ల సూర్యప్రతాప్ చౌహాన్ హత్యకేసులో ప్రధాన నిందితుడైన అసద్.. శనివారం అర్ధరాత్రి పోలీస్ ఎన్కౌంటర్ లో హతమయ్యాడు. మే 28న బక్రీద్ పర్వదినం రోజున.. ఘజియాబాద్ లోని ఖోడా ప్రాంతంలో సూర్యప్రతాప్ పై అసద్, అతని అనుచరులు కత్తితో దాడిచేశారు. సూర్యప్రతాప్ కు తీవ్రగాయాలపాలవ్వగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సూర్యప్రతాప్ బక్రీద్ రోజునే హత్యకు గురవ్వడంతో.. హిందూ సంఘాలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టాయి. నిందితుల్ని తక్షణమే అరెస్ట్ చేయాలని లేదా ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశాయి.అసద్ ఎన్కౌంటర్ పై డీసీపీ ధవల్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సూర్యప్రతాప్ హత్యకేసులో ఐదుగురిని నిందితులుగా చేర్చామని, వెంటనే ముగ్గురిని అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడైన అసద్ పరారీలో ఉండటంతో అతనిపై రూ.50,000 రివార్డు కూడా ప్రకటించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి.. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే అసద్ తన అనుచరుల నుండి డబ్బులు వసూలు చేసుకుని నగరం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లు శనివారం రాత్రి పోలీసులకు ముందస్తు సమాచారం అందిందని, దీంతో అతడిని పట్టుకునేందుకు ఖోడా, ఇందిరాపురం పోలీస్ స్టేషన్ల నుంచి టీమ్స్ పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాయని తెలిపారు. ఆ సమయంలో బైక్ పై వస్తున్న అసద్ ను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. పోలీసులపై కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ లో భాగంగా పోలీసులు చేసిన ఎదురుకాల్పుల్లో అసద్ తీవ్రంగా గాయపడ్డాడని, వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు ప్రకటించారు. ఈ కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి కూడా గాయపడగా.. ప్రస్తుతం ఆయనకు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి.. నిందితుడు వాడిన బైక్, ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసద్ తో పాటు ఉన్న మరో వ్యక్తి పరారవ్వడంతో.. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఎన్కౌంటర్ పై మృతుడి తల్లి స్పందించింది. అసద్ చనిపోయిన ఫొటో చూపిస్తేనే



అతను ఎన్కౌంటర్లో చనిపోయినట్లు నమ్ముతానన్నారు. తన కొడుకును ఏడుగురు కలిసి అతి కిరాతకంగా చంపారని, మిగిలిన నిందితుల్ని కూడా ఇలాగే ఎన్కౌంటర్ చేయాలని, వారందరి ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వగా, బీఎస్పీ అధినేత్రి మాయావతి కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేత కార్మికుల వెట్టిచాకిరికి వేల కట్టలేని యాజమాన్యాలు....

**చేనేత కార్మికులు నోటికి నల్ల గుడ్డ కట్టుకొని వినూత్నంగా నిరసన.....**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఏళ్ల తరబడి పవర్ లూమ్ కార్మికులు వెట్టి చాకిరి తో కుటుంబ పోషణకే జీవితమంతా పని చేస్తూ కొనసాగుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికుల సమ్మె ఆదివారం 10వ, రోజుకు చేరుకుంది, యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో భావన రుషి చేనేత కార్మికులు నోటికి నల్ల గుడ్డ కట్టుకొని వినూత్నంగా కార్మికులు నిరసన తెలిపారు . సమ్మెకు సంఘీభావం తెలపడానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం పాల్గొని మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సి ఉన్న యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మొండి వైఖరి వీడాలని విమర్శించారు. 10 రోజులుగా సమ్మె జరుగుతున్న యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి రోజూ పని చేస్తే గాని పూట గడవని చేనేత కార్మికులు 10 రోజులుగా సమ్మె చేస్తున్న నేత కార్మికులకు, గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం విడ్డూరమని గత ఆరు సంవత్సరాలలో నిత్యవసర సరుకులు రోజురోజుకి పెరుగుతున్న నైపద్యంలో కార్మికులు చేస్తున్న పనికి ప్రతిఫలం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సిన యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు, యాజమాన్యాలు స్పష్టత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు కూడా




రెండింతలు అయ్యాయని ఇప్పటికైనా యాజమాన్యాలు నేత కార్మికుల సమస్యను మానవత దృక్పథంతో అర్థం చేసుకొని కూలి రేట్ల ధరలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొని భావన రుషి కార్మిక సంఘానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎండి దస్తగిరి, గణపురం నర్సింలు, దాసరి రమేష్, బల్ల శ్రీనివాస్, మదనాల వెంకటేష్, మదనాల శంకర్ పాల్గొన్నారు.

# భారత త్రివిధ దళాలకు కొత్త బాస్.. ఇక పాకిస్థాన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ బ్యూరో :** భారత్ కు సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, చైనాతో ఎప్పుడూ ప్రమాదం పొంచి ఉంటూనే ఉంది. ఈ క్రమంలో భారత కొత్త చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా జనరల్ ఎన్ ఎస్ రాజా సుబ్రమణి బాధ్యతలు స్వీకరించారు. జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం మే 30 న ముగిసిన నేపథ్యంలో ఆయన స్థానంలో రాజా సుబ్రమణి నియమితులయ్యారు. పాకిస్థాన్, చైనా వ్యవహారాలపై రాజా సుబ్రమణికి లోతైన అవగాహన ఉంది. సైన్యంలో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న "మిలిటరీ థియేటరైజేషన్" ప్రణాళిక అమలు, మూడు దళాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై రాజా సుబ్రమణి దృష్టి సారించనున్నారు.ఇక చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దిల్లీలోని సౌత్ బ్లాక్ లాన్స్ లో జనరల్ రాజా సుబ్రమణికి త్రివిద దళాలు గౌరవ వందనాన్ని సమర్పించాయి. ఆ తర్వాత దేశ రాజధానిలోని అమరవీరుల స్థూపం వద్ద రాజా సుబ్రమణి నివాళులు అర్పించారు. గతంలో నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్(ఎన్ ఎస్సీ ఎస్)లో సైనిక సలహాదారుగా రాజా సుబ్రమణి సేవలు అందించారు. అలాగే గతేడాది జులై 31న వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా ఆయన పదవీ విరమణ చేశారు.భారత కొత్త చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జనరల్ రాజా సుబ్రమణి మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. సాయుధ దళాల్లో రూపాంతరం, సంస్థాగత సంస్కరణల అమలే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రధానమంత్రి ప్రతిపాదించిన జేఏఐ (జాయింట్ నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) దృష్టికోణాన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రక్షణ మంత్రిత్వ శాఖ, వ్యూహాత్మక సంస్థలు, సంబంధిత వర్గాలన్నీ ఐక్యంగా పనిచేసేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు.



మన సైనికులు, నావికులు, వాయుసేన యోధుల ధైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మేం ఎప్పుడు గుర్తుంచుకుంటామన్నారు. అలాగే దేశ భద్రతకు ఆత్మనిర్భరతే మూలస్తంభమని, స్వదేశీ ఆయుధాల అభివృద్ధి, సైన్యంలో వాటి వినియోగాన్ని వేగవంతం చేస్తామని తెలిపారు. ఇక జనరల్ రాజా సుబ్రమణి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గానే కాకుండా రక్షణమంత్రికి ప్రధాన సైనిక సలహాదారుగా కూడా వ్యవహరిస్తారు.

# సర్కారు బడుల బలోపేతానికి ప్రీ - ప్రైమరీ స్కూల్స్....

**రాజపేట మండలానికి ఎనిమిది స్కూల్స్ మంజూరు....**
**సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్త విద్యావ్యవస్థకు శ్రీకారం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రాథమికోన్నత పాఠశాలల్లో 2026-27 నూతన విద్యా సంవత్సరంలో ప్రీ-ప్రైమరీ బోధన ప్రారంభించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజపేట మండలంలో 8 ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా ప్రీ-ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించేందుకు జిల్లా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. రాజపేట మండలంలో గతేడాది 2 ప్రీ-ప్రైమరీ బడులు ప్రారంభించగా, అందులో బూరుగుపల్లి పాఠశాల మూతపడగా పారుపల్లి గ్రామంలో కొనసాగుతోంది. కొత్త వాటితో కలుపుకొని 9 కానున్నాయి. దీంతో వచ్చే నెల 12వ తేదీ నుంచి మండలంలో కార్పొరేట్కు దీటుగా ప్రీ-ప్రైమరీ విద్య మరింత అందుబాటులోకి రానుంది. ఈ బడుల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫర్నిచర్, ఇండోర్, అవుట్డోర్ ఆట వస్తువులు, పెయింటింగ్స్ వంటి ఏర్పాట్ల కోసం ప్రతీ పాఠశాల కు ప్రత్యేక నిధులు మంజూరు కానున్నాయి. రాజపేట మండలంలో కొత్తగా దూది వెంకటాపురం, పుట్టగూడెం, బేగంపేట, సింగారం, పాముకుంట, చల్లూరు, బొందుగుల, రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభం కానున్నాయి.ఒక్కో బడిలో ఇన్స్ట్రక్టర్..ఒక ఆయా : ప్రతి పాఠశాలలో ఒక ఇన్స్ట్రక్టర్తో పాటు ఒక ఆయాను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించనున్నారు. ఇన్స్ట్రక్టర్కు నెలవారీ గౌరవ వేతనం రూ.8 వేలు, ఆయాకు రూ.6వేలుగా నిర్ణయించారు. నియామకాలకు సంబంధించి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసి, త్రీమెన్ కమిటీ ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. పాఠశాలల్లో వచ్చే నెల ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ సెక్షన్లు ప్రారంభించాలని ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రీ- ప్రైమరీ విద్యకు ఆర్థిక కష్టాలు ఉండకూడదనే ఉద్దేశంతో రూ.లక్ష నిధులను మంజూరు చేస్తోంది.

# వికసించిన రఘునాథపురం పాఠశాల విద్య కుసుమాలు.......

**త్రిబుల్ ఐటీ బాసరకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక.......**
**అభినందించిన జిల్లా విద్యాధికారి కందుల....**
**ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా...మండల విద్యాధికారి చందా రమేష్**


P Bindu Madhav 559


K. Prajwal - 569


S. Bhanu Sree, 565


B Ramteja 562


D Sirivennela 552

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం రఘునాథపురం పాఠశాల విద్యార్థులు మరొక్కసారి వారి ప్రతిభను చాటుకుని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ టెక్నాలజీస్ ద్వారా బాసర విడుదల చేసిన జాబితాలో 2026 సంవత్సరానికి 5 గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపిక వివరాలను సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.మనోజ్ కుమార్ ఆదివారం తెలిపారు. కీసర ప్రజ్వల్, శెట్టి భాను శ్రీ, పన్నీరు బిందు మాధవ్, భోగ రామ్ తేజ, దొమ్మాటి సిరివెన్నెల ఉన్నారు. ఈ ఫలితాల నేపథ్యంలో మండల విద్యాధికారి చందా రమేష్ విలేకరులతో మాట్లాడుతూ.... జిల్లా స్థాయిలోనే రఘునాథపురం పాఠశాలకు ప్రముఖ స్థానం ఉందని ఇది మరొకసారి నిరూపణ అయిందని తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా అందిస్తున్నామన్నారు ఈ సందర్భంగా చందా రమేష్ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పక్కా ప్రణాళికతో విద్యార్థులు చేసిన కృషి ఫలితంగానే 5గురు విద్యార్థుల ఎంపిక సాధ్యమైందని తెలుపుతూ ఇట్టి ఫలితాల సాధన కోసం అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులను కృషి చేసిన విద్యార్థులను అభినందించారు త్రిబుల్ ఐటీ బాసరకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ రఘునాథపురం పాఠశాలను జిల్లా స్థాయిలో ప్రముఖ స్థానంలో నిలిపినందుకు పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఎంపికను పురస్కరించుకొని గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.

# అభేద్యంగా సరిహద్దులు..
# బార్డర్ దాటాలంటే శత్రువులకు తడిసిపోవాల్సిందే

**పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**
**స్మార్ట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్న కేంద్రం**
**కీలక పాత్ర పోషించనున్న పది వ్యవస్థలు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ డెస్క్: పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో ఉన్న అంతర్జాతీయ సరిహద్దును ఇకపై అభేద్యంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక స్మార్ట్ ఫెన్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నది. వచ్చే ఏడాదిలోగా ఈ సమగ్ర భద్రతా గ్రిడ్ ప్రణాళికను దశలవారీగా అమలు చేయనున్నారు. సరిహద్దు భద్రతా దళంకు 24 గంటలూ నిఘా సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ అధునాతన పరికరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా యాంటీ-డ్రోన్ పట్రోల్ వాహనాలు, ఆధునిక రాడార్లు, లాంగ్ రేంజ్ రీకానైసెన్స్ అండ్ అబ్జర్వేషన్ సిస్టమ్, ఫార్వర్డ్ లుకింగ్ ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలు, థర్మల్ కెమెరాలు, సమగ్ర సమగ్రిత సరిహద్దు నిర్వహణ వ్యవస్థ, కృత్రిమ మేధస్సుతో పనిచేసే రోబోలు, డ్రోన్ కమాండోలు వంటి అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా సరిహద్దులోని సున్నిత ప్రాంతాల్లో నిరంతర నిఘా మరింత సులభం కానుంది.

ఎలక్ట్రో-ఆప్టికల్ సెన్సార్ సిస్టమ్


ఈ వ్యవస్థను సరిహద్దులోని 'కళ్ళు'గా చెప్పొచ్చు. అధిక పవర్ కలిగిన కెమెరాలు, లెన్సులు, సెన్సార్లు కలిసి పని చేస్తాయి. పగలు స్పష్టమైన దృశ్యాలు అందిస్తే.. రాత్రివేళల్లో ఇన్‌ఫ్రారెడ్ సాంకేతికత ద్వారా వేడి ఆధారంగా మనుషులు, వాహనాలను గుర్తించగల సామర్థ్యం ఉంటుంది. దూరంగా కదులుతున్న చిన్న కదలికను కూడా పసిగట్టే సత్తా దీని సొంతం.

మల్టీ-సెన్సర్ ఫార్వర్డ్ లుకింగ్ ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ

ఇది ఒకే సమయంలో అనేక రకాల సెన్సార్లను కలిపి పని చేస్తుంది. థర్మల్ కెమెరాలు శరీర ఉష్ణోగ్రత ఆధారంగా మనుషులను గుర్తిస్తే, షార్ట్-వేవ్ ఇన్‌ఫ్రారెడ్ మబ్బులు, పొగమంచు, చీకటి వంటి పరిస్థితుల్లో కూడా స్పష్టత ఇస్తుంది. అంటే వాతావరణం ఎలా ఉన్నా నిఘా మాత్రం పక్కాగా ఉంటుంది.

సమగ్ర సరిహద్దు నిర్వహణ వ్యవస్థ

ఇది మొత్తం వ్యవస్థకు 'మెదడు' లాంటిది. సరిహద్దులో ఉన్న సెన్సార్లు, కెమెరాలు, రాడార్ల నుంచి వచ్చే సమాచారం అంతా ఒకే కంట్రోల్ రూమ్‌కి చేరుతుంది. అక్కడ ఏఐ బేస్డ్ సాఫ్ట్‌వేర్ ఆ డేటాను విశ్లేషించి అనుమానాస్పద కదలికలను వెంటనే గుర్తిస్తుంది. దీంతో జవాన్లు వెంటనే స్పందించగలుగుతారు. ఈ వ్యవస్థ జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో ఏర్పాటు చేస్తున్నారు. రాజస్థాన్‌లోని పాత కంచెలను కూడా ఈ సాంకేతికతకు అనుగుణంగా మార్చనున్నారు.



లేజర్ రేంజ్‌ఫైండర్

దూరాన్ని అత్యంత ఖచ్చితంగా కొలిచే ఈ పరికరంలో బిల్ట్ కంపాస్, జీపీఎస్ సౌకర్యం ఉంటుంది. కంట్రోల్ రూమ్, బంకర్ నుంచే రిమోట్‌గా ఆపరేట్ చేయవచ్చు. ఫైబర్ ఆప్టిక్ లింక్ ఉన్న ప్రాంతాల్లో ఇది కొన్ని కిలోమీటర్ల దూరం వరకు పనిచేస్తుంది. జీపీఎస్ కంపాస్ కలిపి ఉన్నందున ఒక లక్ష్యం ఎక్కడ ఉందో కోఆర్డినేట్స్‌తో సహా తెలుసుకోవచ్చు. ఇది దాడి, ఆపరేషన్ ప్లానింగ్‌లో కీలకపాత్ర పోషిస్తుంది.

యాంటీ-డ్రోన్ పెట్రోల్ వాహనం (ఇంద్రజాల్)

ఇది డ్రోన్‌లను ఎదుర్కొనే మొబైల్ యూనిట్. 10 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్‌లు ఎక్కడ ఉన్నాయో గుర్తిస్తుంది. 5 కిలోమీటర్ల లోపు వాటి సిగ్నల్స్‌ను హ్యాక్ చేసి నియంత్రించగలదు. మరింత దగ్గరగా వస్తే 2 కిలోమీటర్ల పరిధిలో చిన్న డ్రోన్‌లను గాల్లోనే అడ్డుకునే ఇంటర్‌సెప్టర్ డ్రోన్‌లను విడుదల చేస్తుంది. అంటే ఇది ఒక 'మూవింగ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ లాంటిదన్నమాట.

లాంగ్ రేంజ్ కాంప్లెక్స్ సర్వైలెన్స్ సిస్టమ్

ఇందులో పీటీజెడ్ కెమెరాలు, స్టాటిక్ కెమెరాలు, ఐఆర్ఐడీఎస్ వంటి ఇంటెలిజెంట్ సెన్సింగ్ వ్యవస్థలు ఉంటాయి. ఇది ముఖ్యంగా చొరబాట్లకు అవకాశం ఉన్న పాయింట్లను నిరంతరం గమనిస్తుంది. ఏదైనా కదలిక కనిపిస్తే వెంటనే అలర్ట్ పంపుతుంది.

యాంటీ-డ్రోన్ గన్ సిస్టమ్

ఇది ఒక రకమైన ఎలక్ట్రానిక్ 'జామ్ గన్' లాంటిది. డ్రోన్ కమ్యూనికేషన్ సిగ్నల్స్‌ను బ్లాక్ చేసి దాన్ని నేలపైకి దింపుతుంది. అలాగే, డ్రోన్ ఎక్కడి నుంచి వచ్చిందో కూడా ట్రేస్ చేయగలదు. దాంతో డ్రోన్ దాడులను తక్షణమే ఆపవచ్చు.

ఏఐ రోబోలు, రాడార్లు

పర్వతాలు, నదులు, అడవులు వంటి ప్రమాదకర ప్రాంతాల్లో మనుషుల కంటే రోబోలు ఎక్కువగా ఉపయోగపడతాయి. ఇవి కెమెరాలు, సెన్సార్ల సహాయంతో నిత్యం కదలికలను గమనిస్తాయి. రాడార్లు అయితే వాయుమార్గంలో వస్తున్న వస్తువులను (వాహనాలు, డ్రోన్‌లు) దూరం నుంచే గుర్తిస్తాయి.

హ్యాండ్‌హెల్డ్ థర్మల్ ఇమేజర్

ఇది సైనికులు చేతిలో పట్టుకుని ఉపయోగించే చిన్న పరికరం. చీకట్లో కూడా మనుషుల శరీర వేడిని గుర్తించి వారిని స్పష్టంగా చూపిస్తుంది. అడవులు, రాత్రి గస్తీలో ఇది చాలా ఉపయోగకరం.


దుర్గా డ్రోన్ స్క్వాడ్రన్

ఇది మహిళా కమాండోల ప్రత్యేక విభాగం. వీరు డ్రోన్ ఆపరేషన్‌లలో శిక్షణ పొందిన వారుంటారు. డ్రోన్‌లను ఎగరవేయడం మాత్రమే కాదు.. దాడి, రక్షణ, రాత్రి ఆపరేషన్లు, ఆర్ఎఫ్ జామింగ్, పేలోడ్ నిర్వహణ వంటి అంశాల్లో కూడా నైపుణ్యం కలిగి ఉంటారు. కైనెటిక్ ఇంటర్‌సెప్టర్ టెక్నాలజీ వంటి ఆధునిక శిక్షణ ఈ బృందానికి అందించారు. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ టెక్నాలజీ కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఇది ప్రత్యేకత సంతరించుకుంది.

# తుర్కపల్లి (ఎం) ఎస్ఐ పై డీజీపీకి ఫిర్యాదు

**క్రమంగా తప్పుడు ఎఫ్ఐఆర్, చార్జ్‌షీట్ నమోదు చేశారని ఆరోపణ**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తనపై కావాలనే తప్పుడు కేసు పెట్టి, అక్రమంగా ఎఫ్ఐఆర్ మరియు చార్జ్‌షీట్ నమోదు చేశారంటూ ఓ సామాజిక కార్యకర్త తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి (ఎం) ఎస్ఐ మహ్మద్ తఖీయుద్దీన్ తనపై వ్యక్తిగత ద్వేషంతో, కావాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు నమోదు చేసారని అదే మండలానికి చెందిన బొడుసు మహేష్ యాదవ్ అనే సామాజిక కార్యకర్త డీజీపీకి ఫిర్యాదు చేశారు. తనపై వచ్చిన ఆరోపణల ఫిర్యాదులో పిటీషనర్ ఇచ్చిన దరఖాస్తులో ఉన్న అంశాలు కాకుండా, ఎస్ఐ తక్యుద్దీన్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు సృష్టించి, వివిధ సెక్షన్లను అదనంగా జోడించి క్రైమ్ నంబర్ 208/2025 తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఆ తప్పుడు కేసు ఆధారంగానే చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని ఫిర్యాదు లో వెల్లడించాడు. ఈ అక్రమ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో బొడుసు మహేష్ యాదవ్ తన ఫిర్యాదు లేఖలో డీజీపీని కోరారు.



Date: 28/05/2025

To
Director General of Police.
Telangana.

Respected Sir,

I, Mahesh Bodusu Yadav S/o.Ailaiah, age 30 years, Occupation: social worker R/o.H.No.2-53/1, Gollagudem Village, Thurkapally Mandal, Yadadri Bhuvanagiri District, Telangana

Subject: false FIR false charge sheet

cr no 208/2025 Thurukapally Sub-Inspector of Police Mohd Thakiuddin he deliberately filed a false application against on me, registered a false FIR against me, and filed a false charge sheet against me.Therefore, they can investigate this and take appropriate legal action against them.

Thanking you,

IN WARD
29 MAY 2025
Office of the Director General of Police
Telangana, Hyderabad

Mahesh Bodusu Yadav S/o.Aila
R/o.H.No.2-53/1,
Gollagudem Village,
Thurkapally Mandal,
Yadadri Bhuvanagiri District
Cell: 9908986203

# సీఎం పర్యటన భద్రతపై ప్రత్యేక సమీక్ష



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కు జూన్ 1న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన భద్రతా ఏర్పాట్లపై ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. సీఎం భద్రతా అధికారులు శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా సమావేశంలో పాల్గొన్నారు.సీఎం హెలికాప్టర్ ద్వారా కెరమెరి మండలం కొలామ్, కొఠారి గ్రామాలకు వస్తున్నందున హెలిప్యాడ్ వద్ద అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద బహిరంగ సభ స్థలంలో రెండు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అంబులెన్స్‌లు, నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించాలని నిర్ణయించారు. పర్యటనకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామని కలెక్టర్ హరిత తెలిపారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ హరిత



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కు జూన్ 1న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నిర్విఘ్నంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎం.డేవిడ్, యూవరాజ్ మామ్మట్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఆర్ఓ దాసరి వేణు సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. కెరమెరి మండలం కొఠారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగుడ గ్రామంలో సీఎం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, రెండో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం గిరిజనులు, గ్రామ పటేళ్లతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అత్యవసర వైద్య సేవలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరా నిరంతరం అందేలా చూడాలని ఆదేశించారు. కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద బహిరంగ సభకు వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, హెలిప్యాడ్ వద్ద, సభా స్థలంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు.

# పేరుకే మండల కేంద్రం.. రోడ్ అంతా అధ్వానమే.!



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సిద్దిపేట జిల్లా:

వర్గల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో మొదలుకొని ఎంపీడీవో కార్యాలయం వరకు ఎన్నో రకాలైన కార్యకలాపాలకు వచ్చేటువంటి ప్రజలకు ఇబ్బందిగా రోడ్డు అద్వానంగా మారింది. ఈ రోడ్డును నాయకులు అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు గురి అవుతున్నారు. అంతేకాకుండా ఈమధ్య రైతులు ధాన్యాన్ని పెద్ద మొత్తంలో మండల కేంద్రం సమీపంలో టీజీఐసీ సంబంధించిన రెండు ఆగ్రో రైస్ మిల్లు ఉండడం గమనార్థం దానికి సంబంధించిన వడ్ల లారీలు ట్రాక్టర్లు అధికంగా వస్తు ఆ రోడ్డుపై గుంతలలో పడి ఇబ్బందులకు గురవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు పట్టించుకోని రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుచున్నారు.

# సర్కారు బడి విద్యార్థులకు శుభవార్త...మొదటి రోజే యూనిఫామ్లు పంపిణీ

**39 పాఠశాలలు... 2664 మంది విద్యార్థులు...**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం మొదటి రోజే యూనిఫామ్, షూస్, బెల్టు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సర్కారు ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారు. మండలంలో 39 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, పాఠశాలల్లో 2664 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి రెండు జతల చొప్పున 5328 యూనిఫాం లు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం సమభవన సంఘాల మహిళలకు అప్పగించారు. జూన్ 12న పంపిణీ.. విద్యార్థులకు రెండో జత యూనిఫామ్ కూడా జూన్ నెలాఖరులోపే ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతంలో యూనిఫామ్ ఆలస్యం, నాసిరకం కుట్టు, సైజు సమస్యలపై విమర్శలు రాగా, ఈసారి ప్రతీ మండలంలో ఎంఈఓ ఆధ్వర్యంలో కమిటీలు వేశారు. హెచ్ఎంలు స్వయంగా సైజు, కుట్టు, నాణ్యత చెక్ చేసిన తర్వాతే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. లోపాలుంటే 48 గంటల్లో మార్చి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల కోసం జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు పాలు, రాగి జావ అందించేందుకు చర్యలు చేపట్టారు. నాణ్యతలేని వస్తువులు సరఫరా చేస్తే ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్ చేస్తామని సర్కారు హెచ్చరించింది.

# నూతన కమిషనర్ ను స్వాగతం పలికిన చైర్మన్ ఎం. అశోక్.



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31,జహీరాబాద్ :
సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపాలిటీ కి నూతన కమిషనర్ గా ఆత్మకూర్ మున్సిపాలిటీ నుండి బదిలీపై వచ్చిన శశిధర్ ను ఆదివారం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ శశిధర్ మాట్లాడుతూ కోహిర్ నూతన మున్సిపాలిటీ అయినందున మున్సిపాలిటీని అన్ని రకాల అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని మున్సిపాలిటీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికి అప్పుడు పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ నూతనంగా కోహిర్ మున్సిపల్ కమిషనర్ శాశ్వతంగా రావడంతో మున్సిపాలిటీ ప్రజల సమస్యలు పరిష్కరించడం సులభం అవుతుంది అని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయాలని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు.

# ట్రిబుల్ ఐటీ బాసర కు రాజపేట మండలం నుండి ఏడుగురు విద్యార్థుల ఎంపిక......

**రఘునాథపురం గ్రామంలో ఎంపికైన అధిక విద్యార్థులు....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలంలో ట్రిబుల్ ఐటీ బాసరకు ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండల విద్యాధికారి చందా రమేష్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులు కె.ప్రజ్వల్, బి.రామ్ తేజ్, ఎస్.భాను శ్రీ, బిందు మాధవ్, సిరివెన్నెల, చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన జి.స్రవంతి, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలకు చెందిన గొల్లెన తేజస్విని లు ఎంపికైనట్లు వివరించారు. వారిని ఆయా గ్రామాల సర్పంచులు పల్లె సంతోష్ గౌడ్, భీమగాని రూప బాలనరసయ్య గౌడ్, నడిమింటి నరేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మనోజ్, వసంత, విజయలక్ష్మి లు అభినందించారు.

# విధులను విస్మరిస్తున్న సిఆర్పిలు....

**అదనంగా ఒక పోస్టు ఉండడమే ప్రధాన కారణం....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : విద్యాశాఖ అనుబంధమైన సి.ఆర్.పి లు తమ విధులను విస్మరిస్తునారని ఆరోపణలు రాజపేట మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. నియామకాల లక్ష్యాన్ని పక్కకు పెట్టడంతో గత విద్యా సంవత్సరం మండలంలో ఆశించిన ఫలితాలు లేకుండా పోయాయి. మండలానికి ప్రస్తుతమున్న లెక్కల ప్రకారం ముగ్గురు మాత్రమే అవసరం ఉండగా నలుగురు సి.ఆర్.పి. లు కొనసాగుతుండడంతో ఆశించిన ఫలితాలు కంటే ఎక్కువ ఉండకపోగా కనీస ఫలితాలు కూడా లేకుండా పోయాయి. రాజపేట మండలంలో రెండు క్లస్టర్లకు నలుగురు సిఆర్పిలు కొనసాగుతున్నారు. మొత్తం 13 ఉన్నత 26 ప్రాథమిక ఐదు ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతుండగా వాటిపై పర్యవేక్షణ సీఆర్పీలకే పూర్తిగా ఉన్నప్పటికీ కనీస బాధ్యత లేకుండా గత సంవత్సరం వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు సంబంధిత రికార్డులు మధ్యాహ్న భోజనం ఇతర పర్యవేక్షణ సిఆర్పి లకు అధికారాలు ఉండగా అవేవీ పట్టించుకోకుండా పాఠశాలలోని లోటుపాట్లను మండల విద్యాధికారికి తెలపడం లేదని దీంతో ప్రభుత్వ లక్ష్యాలు నెరవేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఒక సి.అర్.పి అదనంగా పోస్టు ఉండటం కూడా మండలానికి మైనస్ గా మారినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నుండైనా సిఆర్పిల విధులను చక్కగా నిర్వర్తించేలా జిల్లా విద్యాధికారి చర్యలు తీసుకొని అదనంగా ఉన్న సిఆర్పి పోస్టును డిప్యూటేషన్ పై అవసరమున్న మండలానికి వేయాలని కోరుతున్నారు.

# ఢిల్లీ దెబ్బకు పాక్ దిక్కుతోచని స్థితి: కరాచీ తాగునీటి సంక్షోభమే ప్రత్యక్ష సాక్ష్యం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ బ్యూరో :**
**పాక్‌కు తగిలిన సింధు జలాల ఒప్పందం నిలిపివేత సెగ**
**ఢిల్లీ వ్యూహాత్మక నిర్ణయంతో కరాచీలో తీవ్ర సంక్షోభం**
**దాహంతో అల్లాడుతున్న కరాచీ నగర జనాభా**
**నీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడుతున్న ప్రజలు**
**నిలువు దోపిడీ చేస్తున్న అక్రమ వాటర్ మాఫియా**

భారత్ గీసిన జల వ్యూహం పొరుగు దేశాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తోంది. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ఢిల్లీ తీసుకున్న 'సింధు జలాల ఒప్పందం నిలిపివేత' నిర్ణయం సెగ.. ఇప్పుడు పాక్ ఆర్థిక రాజధాని కరాచీకి గట్టిగా తగులుతోంది. ఢిల్లీ పెంచిన వ్యూహాత్మక ఒత్తిడి వల్ల ఆ దేశంలో నీటి లభ్యత దారుణంగా పడిపోయింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా కరాచీ మహానగరం ఇప్పుడు చుక్క నీటి కోసం అల్లాడిపోతోంది.

కరాచీలో కన్నీరు

సింధు ఒప్పందానికి బ్రేక్ పడటంతో కరాచీ నగరంలో నీటి సంక్షోభం ముదిరింది. దాదాపు మూడు కోట్ల జనాభా ఉన్న ఈ నగరంలో 70 శాతం మందికి పైగా నీళ్లు అందడం లేదు. రోజుకు 400 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత వేధిస్తుండటం తో జనం విలవిల్లాడుతున్నారు. రెండు వారాలుగా చుక్క నీరు రాకపోవడంతో కరాచీ ప్రజలు అలమటిస్తున్నారు.

వాటర్ మాఫియా

ప్రభుత్వ నీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలడంతో కరాచీలో 'వాటర్ మాఫియా' రాజ్యమేలుతోంది. ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపైనే పూర్తిగా ఆధారపడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమ నిర్వాహకులు రేట్లను ఇష్టారాజ్యంగా పెంచేసి దోచుకుంటున్నారు. ఎండలు మండిపోతున్న వేళ కరాచీ ప్రజలకు ఈ వాటర్ ట్యాంకర్లు కొనడం భారంగా మారింది.

పాలకుల చేతకానితనం



ఈ నీటి సంక్షోభం పాకిస్థాన్‌లో పెద్ద రాజకీయ వివాదానికి దారితీసింది. సింధ్ ప్రావిన్స్‌లో దాదాపు ఇరవై ఏళ్లుగా అధికారంలో ఉన్నా కరాచీ నీటి సమస్యను పీపీపీ ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందని ప్రతిపక్ష జమాతే ఇస్లామీ అధినేత హాఫీజ్ నయీమ్ ఉర్ రెహమాన్ మండిపడ్డారు. నగరంలో నీటి కొరత లేదంటూ మేయర్ చేస్తున్న ప్రకటనలు పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు.

ఢిల్లీ పట్టు

కరాచీలో కనిపిస్తున్న ఈ నీటి సంక్షోభం వెనుక భారత్ వ్యూహాత్మక పట్టు స్పష్టంగా కనిపిస్తోంది. సరిహద్దుల్లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేసేందుకే భారత్ ఈ ఆరు దశాబ్దాల ఒప్పందాన్ని పక్కన పెట్టింది. నీటి లభ్యతను నియంత్రిస్తూ పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పాక్ తన బుద్ధి మార్చుకుని ఉగ్రవాదాన్ని పూర్తిగా ఆపే వరకు భారత్ అస్సలు తగ్గేలా కనిపించడం లేదు.

# భారత్ లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపు..?



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ బ్యూరో: పశ్చిమాసియాలో ఉద్రిక్తత కారణంగా అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ తో శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు ఈ వారంలో 11 శాతం మేర క్షీణించాయి. మార్చి 6 తర్వాత ముడి చమురు ధర బ్యారెల్ కు 100 డాలర్లకు పడిపోవడం ఇదే తొలిసారి. భారతీయ రిఫైనరీల ముడి చమురు బాస్కెట్ ధర శుక్రవారం నాటికి బ్యారెల్ కు 97.52 డాలర్లకు పడిపోయింది. అలాగే బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్ కు 91. 12 డాలర్లకు చేరింది.అయితే ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ.. భారత్ లో ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గుతాయా..? అంటే అది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీలపై రోజుకు ఇంకా రూ. 550 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నాయి. దీనికి తోడు అమెరికన్ డాలర్ తో పోలిస్తే భారత రూపాయి విలువ క్షీణించడం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత చమురు సంస్థలు భారీగా పెరగడంతో ఇటీవల భారత్ లో పెట్రోల్ ధరను లీటర్ కు సుమారు రూ.7.5, సీఎన్జీని రూ. 6 చొప్పున పెంచారు. జూన్ 1 నుంచి అమలులోకి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ఎగుమతులపై విండ్ ఫాల్ గెయిన్స్ పన్ను సగానికి(లీటర్ కు రూ. 1.5) తగ్గించింది. అలాగే డీజిల్ పై రూ. 13.5, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై రూ. 9.5 కు తగ్గించింది. ఇక ఇరాన్ యుద్ధం కారణంగా కెమికల్స్, ముడి పదార్థాలు ధరలు 300 శాతం పెరిగాయి. ప్యాకేజింగ్, రవాణా ఖర్చులు కూడా ఎక్కువవడంతో రక్షణ మంత్రిత్వ శాఖ, ఫార్మాస్యూటికల్ విభాగాలు భారత్ లో 384 రకాల అవసరమైన మందుల ధరలను ఒకేసారి పెంచేందుకు చర్చలు నిర్వహిస్తున్నాయి.

# పూలే అంబేద్కర్ సేవా రత్న అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం.

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31 సంగారెడ్డి :
అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న ఉత్తమ సర్పంచ్, విద్యారత్న,ఉమెన్ లీడర్షిప్ అవార్డుల స్వీకరణకు గాను బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ సంగారెడ్డి జిల్లా కమిటీ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణలోని హైదరాబాదులో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు 2026 జూలై 12వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించేకన్ఫరెన్స్ వెస్ట్రన్ ఇండియాలోని ఐదు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,గుజరాత్, రాజస్థాన్, గోవా మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఒక్కరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ మార్నింగ్ స్టేషన్లో వెస్ట్రన్ ఇండియాలో ఎస్సీ, ఎస్టీ,బీసీ అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు. మధ్యాహ్నం సేషనల్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించబడును ఈ అవార్డులకు ఎస్సీ,ఎస్టీ బీసీ మరియు మైనార్టీ మైనార్టీలతోపాటు పూలే అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకుల లా వారు కూడా దరఖాస్తు చేయవచ్చును, అదేవిధంగా ప్రజా ఉద్యమకారులు సంఘ సేవకులు కవులు రచయితలు స్వచ్ఛంద సంస్థల వారు ఈ దరఖాస్తులకు అర్హులవుతారు. ఈ బహుజన సాహిత్య అకాడమీ కి జాతీయ అధ్యక్షుడుగా నల్లా రాధాకృష్ణ తెలంగాణ బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర




ఉపాధ్యక్షులుగా సామ్రాట్ గోవర్ధన్, బాధ్యత లు నిర్వహిస్తున్నారు. పై అవార్డులకు దరఖాస్తు చేయదలచిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
98 488 43 686 9666 8 4 8 301

# పేదల సేవలో జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్....

**చేయి చేయి కలిపి మృతుల కుటుంబాలకు అండగా జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్...**
**ఆర్థిక సాయంతో, పరామర్శతో బాధిత కుటుంబాలకు భరోసా...**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే సూక్తిని ఆచరణలో చూపిస్తూ రాజపేట మండలంలోని జాల గ్రామ యువకులు, గ్రామస్తులు కలిసి ఏర్పాటు చేసిన జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ మానవతా సేవల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన జాల మైసమ్మ తల్లి పేరుతో ఏర్పాటైన ఈ ఫౌండేషన్, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది. ప్రత్యేకించి కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా కుంగిపోయిన కుటుంబాలకు చేయూతనిస్తూ ఫౌండేషన్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక మరణాలు వంటి కారణాలతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నారు. వారి కష్టసుఖాల్లో భాగస్వాములై ఆర్థిక సాయం అందించడం ద్వారా భరోసా కల్పిస్తున్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తుండగా, ఆ నిధులను పారదర్శకంగా మృతుల కుటుంబాలకు అందిస్తున్నారు. చిన్న మొత్తమైనా కష్టకాలంలో అందే ఈ సహాయం బాధిత కుటుంబాలకు గొప్ప ఊరటనిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా కుటుంబ పోషకుడిని కోల్పోయిన కుటుంబాలకు ఈ సాయం కొంత మేర ఆర్థిక భారం తగ్గించడంలో తోడ్పడుతోంది."కష్టం ఒకరి ఇంటికే పరిమితం కాదు.. అది సమాజం మొత్తం బాధ్యత" అనే భావనతో ఫౌండేషన్ పనిచేస్తోంది. ఎవరికైనా ఆపద వస్తే అందరూ కలిసి ఆదుకోవాలనే లక్ష్యంతో సభ్యులు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా వారికి మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సేవల పట్ల గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేటి సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా ఫౌండేషన్ సభ్యులు





మానవత్వానికి కొత్త అర్థం చెబుతున్నారని కొనియాడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సంస్థలకు సమాజం నుంచి మరింత సహకారం లభిస్తే మరెందరో అవసరమైన వారికి సాయం అందించే అవకాశం ఉంటుందని అన్నారు. కన్నీటిలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పడం, కష్టకాలంలో చేయూతనివ్వడం, ఆర్థిక సాయం ద్వారా ఆశలు నింపడం జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ప్రత్యేకతగా నిలుస్తోంది. "మానవత్వమే మహా మతం" అనే సందేశంతో ముందుకు సాగుతున్న ఈ ఫౌండేషన్ సేవలు సమాజానికి స్ఫూర్తిగా మారాయి. గ్రామ ప్రజల సహకారంతో మరింత మందికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను విస్తరిస్తోంది.

# భారత్ పంట పండింది..!
# ఆ క్షిపణుల కోసం క్యూ కడుతున్న దేశాలు..!




హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, సెంట్రల్ బ్యూరో : భారతీయ రక్షణ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికే పలు రక్షణ ఉత్పత్తులను విదేశాలకు విక్రయిస్తున్న మన దేశానికి తాజాగా సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ విషయంలో వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. మన బ్రహ్మోస్ క్షిపణుల ఎగుమతి కోసం వియత్నాం ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. అదే సమయంలో, ఇండోనేషియాతో ఇలాంటి ఒప్పందం తుది దశలో ఉందని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సింగపూర్‌లో ప్రకటించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2030 నాటికి భారత రక్షణ ఎగుమతుల్ని రూ.50,000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

బ్రహ్మోస్ క్షిపణులకు క్యూ కడుతున్న దేశాలు

షాంగ్రి-లా డైలాగ్ భద్రతా సదస్సులో మాట్లాడుతూ రాజేష్ కుమార్. వియత్నాంతో బ్రహ్మోస్ ఎగమతుల కోసం ఒప్పందం ఇప్పటికే కుదిరిందని, అయితే దీనిని ఇంకా బహిరంగంగా ప్రకటించలేదని తెలిపారు. ఇండోనేషియా, వియత్నాం రెండింటికీ సంబంధించిన ఒప్పందాలు తుది దశలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిజానికి, వియత్నాంకు సంబంధించినది ఇప్పటికే సంతకం చేశారని, ఇండోనేషియాతో చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయన్నారు. ఒప్పందం త్వరలో ఖరారు అవుతుందని ఆయన వెల్లడించారు.

వియత్నాం బాటలోనే ఇండోనేషియా

వియత్నాంతో కుదిరిన ఒప్పందం విలువ దాదాపు ?5,800 కోట్లుగా అంచనా. ఇందులో తీర రక్షణ క్షిపణి బ్యాటరీలు, తొలి బ్యాచ్ క్షిపణులు, శిక్షణ, లాజిస్టిక్స్ మద్దతు ఉన్నాయి. భవిష్యత్తులో వియత్నాం బ్రహ్మోస్ ఎయిర్-లాంచ్డ్ వెర్షన్‌ను కూడా కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసిన మొదటి విదేశీ దేశం ఫిలిప్పీన్స్. ఇది 2022లో దాదాపు ₹375 మిలియన్ల ఒప్పందం కుదుర్చుకుంది. ఇండోనేషియాతో ఒప్పందం ఖరారైతే, ఆ దేశం తదుపరి బ్రహ్మోస్ కొనుగోలుదారు కానుంది. ఈ ఒప్పందాలు దక్షిణ చైనా సముద్రంలో నిరంతర ఉద్రిక్తతల మధ్య జరుగుతున్నాయి. వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ దేశాలకు ఈ ప్రాంతంలో చైనాతో ప్రాదేశిక వివాదాలున్నాయి. ఈ సముద్రంలో పెద్ద భాగాన్ని చైనా తనదని వాదిస్తుండగా, అనేక ఆగ్నేయాసియా దేశాలు ఆ వాదనలను వ్యతిరేకిస్తున్నాయి.

బ్రహ్మోస్ ప్రత్యేకతలు ఇవే

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్రూయిజ్ క్షిపణులలో బ్రహ్మోస్ ఒకటి. ఇది దాదాపు మాక్ 3 వేగంతో, అంటే ధ్వని వేగానికి సుమారు మూడు రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతుంది. గాలి, సముద్రం లేదా భూమి నుండి ప్రయోగించగల ఈ క్షిపణి వేగం, ఖచ్చితత్వం ప్రధాన బలాలు. సముద్ర భద్రత పట్ల శ్రద్ధ వహించే దేశాలకు ఇది ఆకర్షణీయమైన ఎంపిక. శత్రు నౌకలు లేదా కీలక సైనిక స్థావరాలపై వేగంగా దాడి చేయగలదు. ఈ రక్షణ ఒప్పందాలు భారతదేశానికి వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనవి. 2020 గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత భారత్, చైనా సంబంధాలు ఉద్రిక్తంగానే ఉన్నాయి. ఈ ప్రాంతంలో తన ప్రభావాన్ని పెంచుకోవాలని, ఉనికిని బలోపేతం చేసుకోవాలని భారత్ ఆశిస్తోంది. మలేషియా, థాయిలాండ్ కూడా బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఈ ఒప్పందాలు సాకారమైతే, దక్షిణ చైనా సముద్ర పరిసరాల్లోని పలు దేశాలు భారతదేశ క్షిపణి వ్యవస్థను వినియోగించవచ్చు.

# భువనగిరి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారామే మాలక్ష్యం .....

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతోనే అభివృద్ధి పనులు.....**
**భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి పట్టణంలోని 30వ వార్డు పహడి నగర్ లో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వార్డు కౌన్సిలర్ ఎండి లయిక్ అహ్మద్ ఆదివారం రోజు బోరు వేసే పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం, ఆదేశాలతో, కౌన్సిలర్ ఎండి లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... వార్డులో నీటి కొరత తీర్చేందుకు బోరు వేశామని. "ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. వార్డ్ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని బోరు వేయించినందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, డిఈఈ లకు వార్డ్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 30ఫీట్లకే మంచినీరు రావడం పై కౌన్సిలర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అహ్మద్, ఎండి జబ్బర్, రామాచారి అహ్మద్ బబ్బు, ఎండి బషీర్,మహబూబ్, మన్సూర్, సల్మాన్ ఖాన్, జహంగీర్, సుల్తాన, ఎండి అరిఫ్, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో రోజంతా
# బయట పనిచేసేవారు పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..

వేసవి కాలం బయట పని చేసే కార్మికులకు ఒక పెద్ద సవాల్ లాంటిదని చెప్పవచ్చు. నిర్మాణ కార్మికులు, రోడ్డు పని చేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీలు వంటి వారు మండే ఎండలో గంటల తరబడి పనిచేయాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఆహారం కేవలం ఆకలి తీర్చడానికే కాదు, శరీరానికి శక్తిని అందించడానికి, నీటి లోపాన్ని తగ్గించడానికి, అలసటను ఎదుర్కోవడానికి కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఎండలో పని చేసే కార్మికులు వేసవికాలంలో ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా, శరీరానికి చల్లదనాన్ని అందించి తీవ్రమైన వేడిని తట్టుకునే శక్తిని ఇస్తాయి. వేసవిలో కార్మికులు భోజనంలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆకలి తగ్గినప్పుడు కూడా పెరుగును సులభంగా తినగలుగుతారు. చాలామంది పెరుగును అన్నంతో కలిపి లేదా రోటీతోపాటు తీసుకుంటారు. ఇది శరీరానికి ఉపశమనం కలిగించడంతోపాటు తేలికైన పోషణను అందిస్తుంది.



**పెరుగు, మజ్జిగ, కూరగాయలు..**

పెరుగుతోపాటు మజ్జిగను కూడా కార్మికులు వేసవి ఆహారంలో ముఖ్యమైన భాగంగా చేసుకోవాలి. రోజంతా చెమటలు పట్టే పనులు చేసే వారికి మజ్జిగ దాహాన్ని తగ్గించి శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. జీలకర్ర పొడి, ఉప్పు లేదా పుదీనాతో తయారు చేసే మజ్జిగ మరింత రుచికరంగా ఉండటంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తక్కువ సమయంలో తాగగలిగే ఈ పానీయం ఎండలో పనిచేసే వారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. అధిక మసాలాలు, నూనెతో చేసిన ఆహారం వేసవిలో భారంగా అనిపిస్తుంది. కనుక పెరుగన్నం, పప్పన్నం లేదా తేలికపాటి ఖిచిడీ వంటి ఆహారాలను ఎంచుకోవాలి. ఇవి కడుపుని నింపడంతోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా అన్నం త్వరగా జీర్ణమై శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, దోసకాయ, నిమ్మకాయ, టమాటా వంటి ముడి కూరగాయలు కూడా వేసవిలో కార్మికుల భోజనంలో తరచూ కనిపిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. ముఖ్యంగా దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో దాహాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, ఉప్పుతో కలిసి తింటే భోజనానికి రుచి పెరగడంతోపాటు వేడి ప్రభావాన్ని కూడా కొంత మేర తగ్గిస్తుంది.

**కొబ్బరినీళ్లు, పండ్లు..**

అవకాశం ఉన్నప్పుడు కొబ్బరి నీరు, సీజనల్ పండ్లు కూడా కార్మికులు ఆహారంలో భాగంగా తీసుకోవాలి. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేయడంలో సహాయపడుతాయి. పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లు అధిక నీటి శాతంతో ఉండటంతో వేసవిలో శరీరానికి చల్లదనం అందిస్తాయి. మామిడి పండ్లు కూడా శక్తినిస్తాయి కానీ ఎక్కువగా తీసుకుంటే భారంగా అనిపించే అవకాశం ఉంటుంది కనుక మితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది కార్మికులు ఉదయం ఇంటి నుంచి తీసుకెళ్లే రోటీలు, కూరలపై ఆధారపడతారు. కనుక సొరకాయ, బీరకాయ, గుమ్మడికాయ, ఆలుగడ్డ వంటి సీజనల్ కూరగాయలతో చేసిన సాధారణ కూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి ఎక్కువసేపు నిల్వ ఉండటమే కాకుండా జీర్ణక్రియకు కూడా అనుకూలంగా ఉంటాయి. తక్కువ నూనె, కొద్దిపాటి ఉప్పుతో తయారుచేసే ఈ భోజనం శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.

**సత్తు పానీయం..**

ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో సత్తు వేసవిలో అత్యంత ప్రజాదరణ పొందిన ఆహారాల్లో ఒకటి. నీటిలో సత్తు, నిమ్మరసం, ఉప్పు కలిపి తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇది ఒకేసారి దాహాన్ని తీర్చడమే కాకుండా పొట్టని కూడా నింపుతుంది. అలాగే అటుకులు వంటి తేలికపాటి ధాన్యాలతో తయారుచేసిన ఆహారాలు కూడా సులభంగా జీర్ణమై శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.వేసవిలో కార్మికులు ఈ సంప్రదాయ ఆహారాలు తీసుకోవడం ద్వారా కేవలం ఆకలి తీరడమే కాదు, మండే ఎండను ఎదుర్కొనే శక్తిని అందించే సహజ రక్షణ కవచాలుగా కూడా పనిచేస్తాయి. తక్కువ ఖర్చుతో, సులభంగా లభించే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో గోమాంసం తరలింపు.!
# హిందూ సంఘాల ఫిర్యాదు.



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం మే 28న చింతగూడ గ్రామ పరిధిలోని కోయవాగు వద్ద పలు ఆవులను దారుణంగా వధించిన ఘటన తీవ్ర దుమారం రేపింది. మరింత దారుణమేమంటే... గ్రామ సర్పంచ్ భర్త, పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌లో గోమాంసాన్ని తరలించేందుకు యత్నించగా స్థానిక హిందూ సంఘాల సభ్యులు అడ్డుకున్నారు.సంఘటనపై మరుసటి రోజే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. అనంతరం గాజుల ప్రశాంత్, మాశెట్టి రాజశేఖర్, మైదం కాళీ, గాదం హరీశ్, రాజేష్, గణేష్, వెంకట్, రమేష్ తదితరులు ఎంపీడీవో, సబ్ కలెక్టర్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు అందించారు.నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వాహనాన్ని వ్యక్తిగత అక్రమ అవసరాలకు వినియోగించినందుకు సర్పంచ్ భర్తపై చర్య తీసుకోవాలని, గోహత్య నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.

# శ్రీనాధ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిజెపి నాయకులు



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐలో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సుంకరనేని శ్రీనాథ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాగా. శ్రీనాధ్ కుటుంబ సభ్యులను యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు. ముందుగా శ్రీనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి బిజెపి పార్టీ తరుపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏలగల వెంకటేష్, మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి....

**స్థానిక ఎమ్మెల్యే, అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి....**
**టీజేఏ జిల్లా అధ్యక్షుడు షానూర్**



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 31, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఆదివారం రోజున టీజేఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు జిల్లాలో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్, రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్, సభ్యులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.